# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 ఆదివారం 22 సెప్టెంబర్ 2024

Digital Edition


# జమిలి ఎన్నికలను అడ్డుకుంటాం..

ప్రజా గొంతుక డెస్క్



ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంపై తెలంగాణముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం సీతారాం ఏచూరి సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన రేవంత్ మాట్లాడుతూ.. జమిలి ఎన్నికల ముసుగులో కొందరు దేశాన్ని కబలించాలనుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏచూరి లేకపోవడం తీరని లోటు. ఏచూరి చూపిన మార్గంలో జమిలి ఎన్నికలను అడ్డుకుంటాం.. పోరాడతాం అని అన్నారాయన.ప్రయత్నిస్తోంది. రాజ్యాంగ మార్పులు, సవరణల విషయంలో ఆ పార్టీ ఎలా వ్యవహరిస్తుందో చూస్తున్నాం. దేశ ఐక్యతను బీజేపీ దెబ్బ తీయాలని చూస్తోంది. దీనికి వ్యతిరేకంగా అందరూ పోరాడాలి" అని రేవంత్ పిలుపుచ్చారు."దేశ రాజకీయాల్లో ప్రజాస్వామిక స్ఫూర్తికి సీతారాం ఏచూరి కృషి చేశారు. పేదల కోసం పాటు పడ్డారు. జీవితకాలం నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి ఉండే వ్యక్తులు అరుదు. రాహుల్గాంధీతో సీతారాం ఏచూరికి చాలా మంచి సంబంధాలు ఉన్నాయి. దశబ్దాలపాటు పేదల సమస్యలపై సీతారాం ఏచూరి కృషి చేశారు" అని రేవంత్ గుర్తు చేశారు.అంతకు ముందు.. సీతారాం ఏచూరి చిత్రపటానికి కేటీఆర్, తమ్మినేని నివాళులర్పించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రజల కోసం పనిచేసి సీతారాం ఏచూరి చిరస్థాయిగా నిలిచారు. ప్రస్తుతం నేతలు పదవుల చుట్టూ పరిభ్రమిస్తున్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం చివరివరకు సీతారాం ఏచూరి నిలబడ్డారు అన్నారు.

## ఈ నెల 28న తెలంగాణకు రానున్న రాష్ట్రపతి

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 28న తెలంగాణలో ఒకరోజు పర్యటనకు వస్తున్నారు. ఆమె పర్యటన సందర్భంగా ప్రభుత్వ ప్రధాన సిఎస్ శాంతి కుమారి అధికారులతో సమావేశమై సమీక్ష నిర్వహించారు. 28న ఉదయం నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవాన్ని, సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో జరిగే భారతీయ కళా మహెూత్సవంలో ఆమె పాల్గొంటారని సీఎస్ వివరించారు.



## మల్లన్న సాగర్ కు వచ్చింది ఎల్లంపల్లి నీళ్లా.. కాళేశ్వరం నీళ్ళా..?

ప్రజా గొంతుక డెస్క్



మల్లన్న సాగర్ కు వచ్చింది ఎల్లంపల్లి నీళ్లా.. కాళేశ్వరం నీళ్ళా..? హరీష్ రావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. ప్రతిపక్షం గుడ్డిగా మాట్లాడుతుందని మండిపడ్డారు. వాస్తవాలు చెప్పాలి అని మా ప్రయత్నం అన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తి అయ్యాకా.. ప్రారంభానికి వస్తా అని కిరణ్ కుమార్ రెడ్డి అంటే.. హెలికాప్టర్ పేల్చేస్తం అన్నం అన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు గుండె కాయ లాంటిదని తెలిపారు. రిడిజైన్ చేసిన ఇంజనీర్ కానీ ఇంజనీర్ కేసీఆర్ కట్టుకథలు అల్లారు అని కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం కుంగిపోతే.. కుట్ర జరిగింది అన్నారని తెలిపారు. మిడ్ మానే రు నుండి వరంగల్ వరకు రిజర్వాయర్లు నింపింది ఎల్లంపల్లి నుండే అని క్లారిటీ ఇచ్చారు. వర్షపు నీటిని సద్వినియోగం చేసుకున్నది ప్రభుత్వం అన్నారు.గౌరవెల్లి నీ కూడా నింపుకోవాలి అని మేము చూస్తున్నామని తెలిపారు. మల్లన్న సాగర్ పోటీపడి.. హరీష్ రావు హడావుడి చేసి మల్లన్న సాగర్.. ఎల్లంపల్లి నుండి నింపిందే అన్నారు. మల్లన్న సాగర్ నింపినందుకు అభినందనలు చెప్తారు అనుకున్నామన్నారు. హరీష్ సమాధానం చెప్పాలి.. మల్లన్న సాగర్ కి వచ్చింది ఎల్లంపల్లి నీళ్లా.. కాళేశ్వరం నీళ్ళా..? అని ప్రశ్నించారు. కాళేశ్వరం లో అంతర్భాగం అనడం కాదన్నారు. ఎల్లంపల్లి నీళ్ళతో నే మల్లన్న సాగర్ నిండిందని తెలిపారు.మిడ్ మానే రు నుండి వరంగల్ వరకు రిజర్వాయర్లు నింపింది ఎల్లంపల్లి నుండే అని క్లారిటీ ఇచ్చారు. వర్షపు నీటిని సద్వినియోగం చేసుకున్నది ప్రభుత్వం అన్నారు.గౌరవెల్లి నీ కూడా నింపుకోవాలి అని మేము చూస్తున్నామని తెలిపారు. మల్లన్న సాగర్ పోటీపడి.. హరీష్ రావు హడావుడి చేసి మల్లన్న సాగర్.. ఎల్లంపల్లి నుండి నింపిందే అన్నారు. మల్లన్న సాగర్ నింపినందుకు అభినందనలు చెప్తారు అనుకున్నామన్నారు. హరీష్ సమాధానం చెప్పాలి..మల్లన్న సాగర్ కి వచ్చింది ఎల్లంపల్లి నీళ్లా.. కాళేశ్వరం నీళ్ళా..? అని ప్రశ్నించారు. కాళేశ్వరం లో అంతర్భాగం అనడం కాదన్నారు. ఎల్లంపల్లినీళ్ళతో నే మల్లన్న సాగర్ నిండిందని తెలిపారు. ఎల్లంపల్లి నువ్వు కట్టినవా? అని ప్రశ్నించారు. మిడ్ మానే రు స్టార్ట్ చేసింది నేను.. పేరమార్చినంత మాత్రానా.. ప్రాజెక్టుల రూపం మారదన్నారు. కాళేశ్వరం ఫెయిల్ ప్రాజెక్టు.. కాళేశ్వరం కుంగి పోయినప్పుడు అధికారం లో మేము లేమన్నారు. కాళేశ్వరం లో ఏం జరిగింది అని కమిషన్ తేల్చుద్ధి అని తెలిపారు.

## చరిత్ర హీనులుగా మిగిలేలా శిక్షిస్తాం

ప్రజా గొంతుక డెస్క్



తిరుమల పవిత్రతకు పూర్వవైభవం తీసుకొస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. తప్పు చేసిన వారు చరిత్ర హీనులుగా మిగిలిపోయేలా కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. సచివాలయంలో నేడు ఆయన మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడుతూ, ఈ వ్యాఖ్యలు చేశారు."తిరుమలకు 200 ఏళ్ల పైబడిన చరిత్ర ఉంది. ఇంట్లోస్వామి వారి లడ్డూ ఉంటే ఇళ్లంతా ఘుమఘులాడేవాసన వచ్చేది. అంతటి పవిత్రత, విశిష్టత ఉన్న లడ్డూనుకల్తీ చేయడమే కాక జగన్ ఎదురుదాడి చేస్తారా?ప్రజలు గుణపాఠం చెప్పినా బుద్ధి మార్చుకోరా..? స్వామివారి అన్న ప్రసాదం స్ఫూర్తితోనే అన్న క్యాంటీన్లు పెట్టాం.తిరుమల శ్రీవారి విషయంలో నేను ఒకటికి పదిసార్లుఆలోచిస్తా. స్వామివారి విషయంలో అపచారం తలపెట్టేమాటలు పొరపాటున కూడా చేయం. వాస్తవాలతోభక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయనే బాధ నాకూఉంది. అలాగని గత పాలకులు చేసిన దుర్మార్గాలుచూస్తూ ఊరుకోవాలా?" అని చంద్రబాబు ప్రశ్నించారు.కోట్లాది మంది శ్రీవారి భక్తుల మనోభావాలకు సంబంధించిన ఈ అంశం చాలా సున్నితమైందని చెబుతూ.. తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని తేల్చిచెప్పారు చంద్రబాబు. వారు చరిత్రహీనులుగా మిగిలిపోయేలా శిక్షిస్తామని స్పష్టం చేశారు.

## ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా అతిషీ ప్రమాణ స్వీకారం

ప్రజా గొంతుక డెస్క్



ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా ఆప్ నేత అతిషీ ప్రమాణ స్వీకారంచేశారు. శనివారం సాయంత్రం ఢిల్లీలోని రాజ్ నివాస్లో లెఫ్టినెంట్గవర్నర్ వీకే సక్సేనా.. ఆమె చేత ప్రమాణం చేయించారు. కాగాఢిల్లీ సీఎం పదవిని చేపట్టిన అతిపిన్న వియస్కురాలిగా ఆమెరికార్డు సృష్టించారు. ప్రస్తుతం ఆమె ఆర్థిక, విద్య, పీడబ్ల్యూడీ,రెవెన్యూ సహా పలు కీలక శాఖలకు మంత్రిగా కూడావ్యవహరిస్తున్నారు.అతిషీ పాటు గోపాల్ రాయ్, కైలాష్ గహ్లోత్, సౌరభ్ భరద్వాజ్, ఇమ్రాన్ హుస్సేన్, ముకేశ్ అహ్లావత్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఇందులో ముకేశ్ అహ్లావత్ దళిత ఎమ్మెల్యే కాగా, తొలిసారి మంత్రిగా ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవాల్, అతిశీ తల్లిదండ్రులు, ఆప్ ఎమ్మెల్యేలు, పలువురు మంత్రులు పాల్గొన్నారు.

## సిద్ధాంతం కోసం పని చేసిన గొప్ప నాయకుడు

ప్రజా గొంతుక డెస్క్



సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ సంస్మరణ సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. సీతారాం ఏచూరి గొప్పదనాన్ని కీర్తించారు. ఉద్యమం నుంచి వచ్చిన బిడ్డలుగా ఏచూరీతో మాబంధం రక్త సంబంధం అని అన్నారు. నమ్మిన సిద్ధాంత కోసం ఆఖరి వరకు..సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ సంస్మరణ సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. సీతారాం ఏచూరి గొప్పదనాన్ని కీర్తించారు. ఉద్యమం నుంచి వచ్చిన బిడ్డలుగా ఏచూరీతో మాబంధం రక్త సంబంధం అని అన్నారు. నమ్మిన సిద్ధాంత కోసం ఆఖరి వరకు పోరాడిన ఏచూరీ జీవితం తమ లాంటి వారికి ఆదర్శం అని పేర్కొన్నారు. ఎప్పుడు కండువా మార్చుతారో తెలియని కాలంలో సీతారాం ఏచూరి జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. ఫిరాయింపుల కాలంలో పదవుల కోసం కాకుండా.. సిద్ధాంతం కోసం పని చేసిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరీ అని కీర్తించారు. తిట్లు, బూతులు చలామణి అవుతోన్న ప్రస్తుత రాజకీయాల్లో ఏచూరీ రాజకీయ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూరిదాయకం అన్నారు.అసలుసిసలైన హైదరాబాద్ బిడ్డ సీతారాం ఏచూరీ అని పేర్కొన్నారు.

# మైనింగ్ స్టాఫ్ ఓర్మెన్స్ లను ఏఐటీయూసీ అసిస్టెంట్ సెక్రటరీ బెదిరింపులు



**నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన మైనింగ్ స్టాప్ సిబ్బంది**

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా లోని ఎస్ఆర్పీ 1 గని ఏఐటీయుసి అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీ మొతుకూరి కొమురయ్య మైనింగ్ స్టాఫ్ ఒర్మెన్స్ పై, బెదిరింపులు, దాడులకు పాల్పడుతున్నాడని మైనింగ్ స్టాఫ్ నల్ల బ్యాడ్జిలతో శనివారం నిరసన తెలిపారు, ఈ సందర్భంగా అతని మీద తగిన చర్యలు తీసుకోవాలని మేనేజ్మెంట్ , ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు సీతారామయ్యను మైనింగ్ స్టాప్ ఓరమెన్స్ కోరారు.

# తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతిని



**ఘనంగా నిర్వహించిన శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ.**

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల పట్టణం శనివారం ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గెరిల్లా పోరాటం చేసిన వీరుడు ఉమ్మడి ఆదిలాబాద్ ముద్దుబిడ్డ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ గారి 12వ వర్ధంతి ని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి ముందు బాపూజీ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి వినమ్రంగ నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమంలో కీలక భూమిక పోషించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తన చేనేత జౌళి శాఖ మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా త్యాగం చేసిన తెలంగాణ జాతిపిత కొండ లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడినారు.తెలంగాణ అస్తిత్వం కోసం,ఆత్మగౌరవం కోసం జీవితకాలం పోరాడిన తొలితరం ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని కీర్తించినారు.అదేవిధంగా మంచిర్యాల జిల్లాకు కొండా లక్ష్మణ్ బాపూజీ మంచిర్యాల జిల్లా కేంద్రంగా నామకరణ చేయాలని, మంచిర్యాల జిల్లా కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ గారి కౌశ్య విగ్రహాన్ని ప్రభుత్వం నెలకొల్పాలని డిమాండ్ చేసినారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకుడు తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక మంచిర్యాల జిల్లా.అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య నాయకులు జంజిరాల నారాయణ,బూర్ల దామోదర్,బూర్ల జ్ఞాని,చిందం మొగిలి అడిచర్ల రాజేశం,చిప్ప రామస్వామి,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హాలియా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



**(ప్రజా గొంతుక న్యూస్) సెప్టెంబర్ 20::షేక్ షాకీర్: హాలియా**

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా భారత స్వాతంత్ర సంగ్రామ పోరాట నాయకుడు తొలితరం తెలంగాణ ఉద్యమకారుడు మలిదశ తెలంగాణ పోరాటయోధుడు నిజాం రజాకార్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాడిన వీరుడు జన్మంతం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కావాలని సామాజిక తెలంగాణ కోసం గల్లి నుంచి ఢిల్లీ దాకా పోరాడిన మహనీయుడు రాష్ట్ర ఏర్పాటు కోసం తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన గొప్ప త్యాగి మూడు తరాల ఉద్యమ నాయకులు గారికి ఇవే మా ఘన నివాళులు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం రమణయ్య ,కోశాధికారి నామని సుధాకర్, సలహాదారులు కొంగరి రవి ,కొంగరి రమణయ్య, చెరుపల్లి ముత్యాలు, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గద్దె నాగరాజు, కొంగరి శ్రీనివాస్ ,ఐటిపాముల శ్రీను ,హరి ,శంకర్, మునిని యాదగిరి, లక్ష్మీనారాయణ, ప్రసాద్, వెంకటేశం, చెరుపల్లి శేఖర్, గడ్డం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందజేసిన చిట్టేడి. జనార్దన్ రెడ్డి



**వలిగొండ సెప్టెంబర్ 21 ప్రజా గొంతుక ప్రతినిధి**

వలిగొండ మండలంలోని అరూరు గ్రామంలో.శుక్రవారం సాయంత్రం .బాసని నరసింహ మృతి చెందడం పట్ల ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆకుటుంబాన్ని పరామర్శించి.5000 రూపాయలు ఆర్థిక సహాయం. అందజేసిన. మాజీ ఎంపీపీ చిట్టి డిజనార్దన్ రెడ్డి వారి. కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ సర్పంచ్ జినుకలదానయ్య మాజీ ఎంపిటిసి బైకాని ముత్యాలు మండల్ మండల్ ఓబీసీసెల్ చిలకమర్రి కనకాచారి కళ్లెం బాల శంకర్ గౌడ సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ జిల్లా నాయకులు ఆవుల స్వామి జిల్లా నాయకులు బండి రవికుమార్ పాల సొసైటీ చైర్మన్ రెబ్బ సత్యనారాయణ రవికుమార్ మచ్చ కార్మిక సంఘం అరూర్ మోదాల వెంకటేష్ రెడ్బస్ రామకృష్ణ ఓరుగంటి రామచందర్ మారగొని శీను మర్రి అశోక్ బాసాని మధు వెలిమినేటి యాదగిరి వెలిమినేటి సంతోష్ శీను రెబస్ రామకృష్ణ సూరపల్లి నరసింహ సలిబద్రి నరసింహ పడిగం మైపాల్ జాడ నవీన్ భిక్షం బోగారం భూపాల్ జిలకల చిన్న సాలయ్య బైకాని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ్ సాగర్ రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి





ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల శనివారం శాసనసభ సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా కుమారుడు చరణ్ రావు, కోడలు శైలేఖ్య తో కలిసి ముఖ్యమంత్రి నిమర్యాదపూర్వకంగాకలిశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి ప్రేమ్ సాగర్ రావు ని శాలువాతో సత్కరించారు. రేవంత్ రెడ్డి కూడా ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానించారు.

# మృతుడి భౌతిక కాయానికి నివాళులర్పించి,

## బాధిత కుటుంబానికి పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**ప్రజా గొంతుక సెప్టెంబర్ 21 డివిజన్ ప్రతినిధి శరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ**



పట్టణంలో హనుమాన్ నగర్ కాలనీకి చెందిన వనం యాదగిరి మరియు బి ఎన్ ఆర్ కాలనికి చెందిన వీరామళ్ళ నర్సింహా మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహంలో మృతుడి భౌతిక కాయానికి నివాళులర్పించి,బాధిత కుటుంబానికి పరామర్శించి,భరోసా కల్పించి,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, కౌన్సిలర్ సైదులు,మురళీ, వైఎస్ కర్ణకర్, శ్రీనివాస్ రెడ్డి,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తా మహేష్ గుప్తా.

**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 20:**



మెదక్ జిల్లా. శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి ప్రముఖ సంఘ సేవకులు, పబ్బ మహేష్ గుప్తా, మండల ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు, కృషి చేస్తున్నటువంటి నాయకుడిగా, ప్రజల కష్టాలను తెలిసిన నాయకుడిగా, అన్నా అంటే నేనున్నానంటూ, ఆపదైన, కష్టమైనా సుఖమైన మండల ప్రజల సంక్షేమానికై తన సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న నిస్వార్ధ, నాయకుడిగా జిల్లావ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు అనతి కాలంలోనే సంపాదించుకున్న గొప్ప నాయకుడు, మండల వ్యాప్తంగా ఆడపడుచుల పెండ్లిలకు, మృతుల కుటుంబాలకు, గ్రామాలలోని యువతకు చేయూతగా, గ్రామాలలోని మంచినీట సమస్యను పరిష్కరించడంలో తనకి ఎవరు సాటు లేరని నిరూపించిన ప్రజాదరణ పొందిన నాయకుడు, విద్యార్థుల చదువుకుల కోసం ఉచిత బస్పాసులను, విద్యార్థులకు ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందించడంలోనూ, విద్యార్థులకు లాప్టాప్స్, దేవాలయాలకు విరాళాలు ఇవ్వడంలో, పేద ప్రజల సంక్షేమానికై తాను సంపాదించినటువంటి డబ్బులు సగభాగం మండల ప్రజల బాగుండాలని అనునిత్యం మండల వ్యాప్తంగా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంలో, పదవి ఉన్నా లేకున్నా ప్రజల సంతోషమే తనకు ముఖ్యమని తెలిపారు. మచ్చలేని నాయకుడిగా నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా మహేష్ గుప్త మండల ప్రజల సేవకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని మండల ప్రజలకు ఆపద వస్తే అందుబాటులో నేనుంటానని సదా ప్రజల సేవలో తాజా మాజీ జెడ్పిటిసి మీ మహేష్ గుప్తా తెలిపారు.

# కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ సహకారంతో అభివృద్ధి

## పదములో, 28వ డివిజన్ వసంత్ విహార్ పేస్-1 కాలనీ

**అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనుల పురోగతిని పరిశీలించిన కార్పొరేటర్,బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో**



బడంగ్ పేట్ మున్సిపాలిటీ లోని 28వ డివిజన్ వసంత్ విహార్ పేస్-1 కాలనీలో రెండవ విడత అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనుల పురోగతిని, పరిశీలించిన కార్పొరేటర్,బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ పరిశీలించినారు.వర్షంలో నడుచుకుంటూ పనులను పరిశీలిస్తుండగా మరికొంతమంది కాలనీవాసులు మాకు కూడా డ్రైనేజీ లైన్లు వేయించవలసిందిగా కోరినారు, కార్పొరేటర్ వెంటనే స్పందించి కాంట్రాక్టర్ తో మాట్లాడి కాలనీవాసులు కోరిన విధంగా అదనంగా డ్రైనేజ్ లైన్లను చేయవలసిందిగా ఆదేశించినారు. అందుకు కాలనీవాసులు సంతోషం వ్యక్తపరిచినారూ.ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు యెన్నం కిష్టా రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై. భీమ్ రెడ్డి, ఆమడపురం రాజు గౌడ్, పోచయ్య, కె. శ్రీ హర్ష, ఎన్.శ్రీనివాస్, ఎస్.శ్రీనివాస్ రెడ్డి, మదన్ మోహన్, సాయిరాం, రోహిత్, శ్రీశైలం, హెమ్ల నాయక్ తదితరులు పాల్గొన్నారు అర్జున్ భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి చేరుకొని ప్రజలకు మరిన్ని సేవలు అందించగలరని కాలనీవాసులు హృదయపూర్వకంగా కోరుకుంటున్నారు.